


127 సార్లు రక్తదానం చేసిన తోట రాజేశ్వర్‌రావు ఆర్యను అభినందిస్తున్న ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్

## ఎంజీఎం దవాఖానలో రక్తదాన శిబిరం

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 2: జాతిపిత గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంజీఎంలో బ్లడ్ బ్యాంకులో వైద్యాధికారి డాక్టర్ ఆశాదేవి ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు సెప్టెంబర్ 16 నుండి రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆశాదేవి తెలిపారు. ఇందులో భాగంగా ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన శిబిరంలో 20 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆమె తెలిపారు. కాగా, రక్తదాతలకు ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు 127 సార్లు రక్తదానం చేసిన తోట రాజేశ్వర్‌రావు ఆర్యను ఎంజీఎం సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో డాక్టర్ మురళి, డాక్టర్ ప్రసాద్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఎల్బీ కాలేజీలో ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 క్రీడల ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 2 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎయిడెడ్, ప్రభుత్వ గురుకులాల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలబాలికలకు 67 ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 క్రీడలకు జిల్లా స్థాయి ఎంపికలు బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపి, జాయింట్ సెక్రటరీ కే సతీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 వరకు ఉదయం 8 గంటలకు లాల్‌బహదూర్ కాలేజీలో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. పాల్గొనే విద్యార్థులు తప్పకుండా అర్హత ఫాం లేదా కాలేజీ గుర్తింపు కార్డు తీసుకు రావాలని సూచించారు




జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్న మంత్రి, చీఫ్ విప్

## సమస్యలపై జర్నలిస్టుల నిరసన ప్రదర్శన

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 2: జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేసి, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని, ఇల్లు, ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల నిరసన కార్యక్రమానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షుడు పిన్నా శివకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పి.విష్ణువర్ధన్, సోమిడి అంజన్‌రావు, ఎండీ నయీం, నాయకులు బరిగెల భాస్కర్, బండి పర్వతాలు, వంగ రమేశ్ యాదవ్, పులికంటి రాజేందర్, దండు మోహన్, ఖాదర్ పాషా, ఎండి ఉస్మాన్, తాండూరి గోపి, శాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

**ఎంజీఎం సెంటర్‌లో..**

వరంగల్ : టీయూడబ్ల్యూజే వరంగల్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఎంజీఎం సెంటర్‌లో నిరసన తెలిపారు. అక్కడి నుంచి ర్యాలీగా వచ్చిన జర్నలిస్టులు బల్దియా ఆవరణలోని గాంధీ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అద్యక్ష,కార్యదర్శులు రాంచందర్, మట్టా దుర్గాప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జన్ను స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆడెపు సాగర్, పెరుమాండ్ల మధు, బొళ్ల అశోక్, సంకినేని సంతోష్, బేతి ఉమాశంకర్, పాపాని భాస్కర్, సాజిద్, అమీర్, అక్రమ్, పోడిశెట్టి విష్ణువర్దన్, వలిశెట్టి సుధాకర్, ఎండీ నయీం, విజయ్‌రాజ్, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గాంధీ సిద్ధాంతాలు అనుసరించాలి

- చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్
- రామన్నపేటలో గాంధీ కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి

గిర్మాజీపేట, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ సిద్ధాంతాలు సదా అనుసరణీయమని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా 29వ డివిజన్ రామన్నపేట సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గాంధీ కాంస్య విగ్రహాన్ని మేయర్ గుండు సుధారాణితో కలిసి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం వారు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ నెల్సన్ మండేలా నల్లజాతి ప్రజల పోరాటాలకు గాంధేయవాదమే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో కన్నా విదేశాల్లోనే గాంధీ విగ్రహాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. గాంధీ వారసులుగా మనం గర్వించాలన్నారు. ఉద్యమ నేత



గిర్మాజీపేట: గాంధీ విగ్రహంపై పూలు చల్లుతున్న చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ రిజ్వాన్ బాషా

కేసీఆర్ కూడా గాంధేయ మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని అనుసరిస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో ప్రధాన పాత్ర పోషించిన గాంధీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రామన్నపేటలో 60 ఏండ్ల క్రితం ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహ స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతి తక్కువ సమయంలోనే విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన మున్సిపల్ కమిషనర్, బల్దియా అధికారులు, సిబ్బందిని మేయర్ అభినందించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వరంగల్ నగరంపై ప్రత్యేక శ్రద్ధ చూపి అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, ఈఈ రాజయ్య, వడ్నాల నరేందర్, ఉప్పలయ్య, మర్రి రవి, బల్దియా అధికారులు, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, బీఆర్‌ఎస్ నాయకులు పూజారి కుమారస్వామి, ఎండీ షఫీ, నాగరాజు, శ్రీరాముల సురేశ్, రాచర్ల రాము, జగన్, శ్రీనాథ్, హరి, రుద్ర శ్రీను, క్రాంతి పాల్గొన్నారు.

**బల్దియాలో గాంధీకి నివాళి**

వరంగల్ : బల్దియా ప్రధాన కార్యాలయంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి మేయర్ సుధారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. బాపూజీ చూపిన అహింసా మార్గంలో నేటి యువత పయనించాలని సూచించారు. సీఎం కేసీఆర్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ స్వరాజ్యం కోసం పల్లె ప్రగతి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈలు సంజయ్‌కుమార్, డీఈ రవికుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికలోకానికి అండగా ఉంటా : చీఫ్ విప్

కాజీపేట, అక్టోబర్ : సంఘటిత, అసంఘటిత కార్మిక లోకానికి అన్ని వేళలా అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కడిపికొండ ఆర్వోబీ వద్ద స్థానిక పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ ఆరో వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ పాల్గొని మాట్లాడుతూ నగరంలోని అసంఘటిత కార్మికులతో తమ కుటుంబానికి 30 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. కార్మికుల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నగరంలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న కార్మిక భవనానికి 6న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆ రోజు జరిగే సభకు అన్ని వర్గాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కార్మిక లోకమంతా తనకు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అసోసియేషన్ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షుడు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, కార్మిక సంఘాల నాయకులు మల్లేశం, తేలు సారంగపాణి, పాలడుగుల శివకుమార్, కాటపురం రాజు, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, అసోసియేషన్ నాయకులు భాస్కర్, సురేశ్, రాజు, శేషాద్రి, బండి విజయ్, బీఆర్‌ఎస్ నాయకులు సుంచు కృష్ణ, మర్యాల కృష్ణ, సుధాకర్, సాదిక్, ఎల్లేశ్, ఎండీ సోని, మహమూద్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, మతిన్, గోవర్ధన్, పోతుల సాంబయ్య, భిక్షపతి, విజయ్‌భాస్కర్, కృష్ణం రాజు, బాబా రఫీక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

- అతివల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- మహిళా సంఘాలకు రూ. 2కోట్ల రుణాల పంపిణీ

ఎల్కతుర్తి, అక్టోబర్ 2 : మహిళా స్వశక్తి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు రూ.37లక్షలతో ఎల్కతుర్తిలో నిర్మించిన మండల శ్రీశక్తి భవనాన్ని మంగళవారం జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకే పెద్దపీట వేశారన్నారు. మండలంలో గృహలక్ష్మి కింద 2160 మంది అర్హులు ఉంటే ఇందులో 360 గృహాలు మొదటి విడతగా మంజూరయ్యాయని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు కల్యాణలక్ష్మి కింద 1622 మందికి రూ.14.74కోట్లు అందించినట్లు వివరించారు. సీఎం కేసీఆర్ గొప్ప దార్శనీకుడని, ఆయన సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి మహిళల దీవెనలు కావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

**రుణాల పంపిణీ, శంకుస్థాపనలు**

మండలంలోని దామెర, కోతులనడుమ, దండేపల్లి, సూరారం గ్రామాల్లో రోడ్డు పనులకు శంకుస్థాపనతో పాటు ఎల్కతుర్తిలో శ్రీశక్తి భవనాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతలపల్లి మీదుగా దామెర వరకు రూ.1.50కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, దామెర నుంచి సోమదేవరపల్లి వరకు రూ.46లక్షలతో నిర్మించే రోడ్డు, కోతులనడుమ నుంచి వీరనారాయణపూర్ వరకు రూ.63లక్షలతో బీటీ రోడ్డు రెన్యువల్, దండేపల్లిలో రూ.కోటితో నిర్మించే సీసీ రోడ్డు, సూరారంలో రూ.37లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు రూ.2 కోట్ల రుణాలను అందజేశారు. కాగా, మహిళలు గ్రామైక్య సంఘాల భవనాలు కావాలని ఎమ్మెల్యేను కోరగా స్థలాలు ఉన్న అందరికీ రెండు రోజుల్లో రూ.10 లక్షలతో భవనాలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలువురు బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, రైతుబంధు కో ఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తంగెడ మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఐకేపీ ఏపీఎం రవీందర్, పీఆర్ ఏఈ ప్రణవ్, సర్పంచ్‌లు కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బోయినపల్లి రజిత, చదిరం వసంత, పుట్ట ప్రమీల, కుర్ర సాంబమూర్తి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వేముల రజిని, గొర్రె ఆదాం, చెవుల కొమురయ్య, గ్రామైక్య సంఘం మండల అధ్యక్షురాలు స్వర్ణలత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు గొల్లె మహేందర్, పిట్టల మహేందర్, దేవేందర్‌రావు, గుండా ప్రతాప్‌రెడ్డి, లోకిని సూరయ్య, అల్లకొండ రాజు, హింగె శివాజీ, మేకల కోమల, గొడిశాల వినయ్, శ్రీకాంత్‌యాదవ్, మహిపాల్‌రెడ్డి, రవీందర్‌రావు, సాతూరి వెంకన్న పాల్గొన్నారు.